గెలుపుపై ఎవరి ధీమా వారిదే



ఉడేగోళం పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

రాయదుర్గం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓట్ల పండుగ ముగిసింది. నియోజకవర్గంలోని 296 పోలింగ్ బూత్‌ల పరిధిలో 2,64,352 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,27,248 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత 2019 ఎన్నికలల్లో 86.36 శాతం పోలింగ్ నమోదైతే, ప్రస్తుత ఎన్నికల్లో 86.96 శాతం పోలింగ్ అదనంగా నమోదైంది. అర్బన్ సహా ఐదు మండలాల్లోనూ ఓటింగ్ శాతంపై స్పష్టత వచ్చింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపై ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బూత్‌లు, గ్రామాల వారీగా ఓట్ల లెక్కలతో కుస్తీ పడుతున్నారు. తమకు ఎంత మేర ఓట్లు పడ్డాయి..? ప్రత్యర్థికి ఎక్కడ అనుకూలం జరిగింది..? అనే కోణంలో నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై లెక్కలేస్తున్నారు. పైకి ఎవరికి వారు ధీమాగా ఉన్నా, మహిళల ఓట్లు కలిసొచ్చే నాయకుడే విజయం సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సోమవారం రాత్రి 10 గంటల దాక పోలింగ్ జరగడంతో మంగళవారం మధ్యాహ్నం బూత్‌ల వారీగా లెక్కలపై స్పష్టత వచ్చింది. దీంతో తమ అనుచరులు, పార్టీ ముఖ్య నాయకుల ద్వారా సమాచారం తెప్పించుకొని గెలుపు, ఓటములు, మెజార్టీ పై విశ్లేషణ చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం..

అర్బన్‌లో కంటే వైఎస్సార్‌సీపీ కి మంచి పట్టుండే గ్రామీణ ప్రాంతంలోనే పోలింగ్ శాతం అధికంగా నమోదైంది. దీంతో గత ఎన్నికల కంటే రెట్టింపు స్థాయి మెజార్టీతో ఫ్యాన్ సునామి సృష్టిస్తోందని మేధావులు భావిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలన్నీ సీఎం జగన్ పక్షనా నిలిచారు. స్వచ్ఛందంగా తరలివచ్చి తమ మద్దతు చాటారు. రాష్ట్ర ప్రభుత్వంలో అత్యధికంగా లబ్ధి పొందిన మహిళలు అధికార పక్షానికే జై కొట్టారనే తెలుస్తోంది. దీంతో మెట్టు గట్టెక్కడం ఖయమని అందరూ భావిస్తున్నారు. టీడీపీ శ్రేణులు నైరాశ్యం నెలకొందని తెలుస్తోంది.

బూత్‌ల వారీగా నమోదైన ఓటింగ్ వివరాలు

బూత్	గ్రామం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
01	మడేనహళ్లి	732	680	90.90
02	హెచ్ సిద్దాపురం	889	817	90.90
03	హెచ్‌ఎస్ తాండా	548	480	87.59
04	ఓబుళాపురం	1278	1103	86.13
05	ఓబుళాపురం	1263	1086	85.99
06	డి హీరేహాళ్	1174	1018	86.71
07	డి హీరేహాళ్	1222	1070	87.56
08	డి హీరేహాళ్	1269	1082	85.26
09	డి హీరేహాళ్	1197	1036	86.55
10	డి హీరేహాళ్	1150	972	84.52
11	డి హీరేహాళ్	911	795	87.27
12	మడెనహళ్లి	1209	1115	92.92
13	లక్ష్మీపురం	638	597	93.57
14	జాజరకల్లు	845	789	93.37
15	హిర్డేహాళ్	584	567	97.09
16	పులకుర్తి	774	651	84.11
17	పులకుర్తి	1039	898	86.43
18	హొసగుడ్డం	1121	1002	89.38
19	మల్లికేతి	1137	1010	88.83
20	చెర్లోపల్లి	828	705	85.14
21	చెర్లోపల్లి	726	645	88.84
22	నాగలాపురం	1331	1234	92.71
23	తిమ్మలాపురం	467	434	92.93
24	సోములాపురం	699	632	90.41
25	కూడ్లూరు	405	392	96.79
26	సోములాపురం	659	622	94.39
27	గొడిశెలపల్లి	520	462	88.85
28	గొడిశెలపల్లి	878	790	89.98
29	గొడిశెలపల్లి	660	596	90.30
30	గొడిశెలపల్లి	1239	1099	88.70
31	సంజీవ రాయునికోట	310	276	89.03
32	దొడగట్ట	610	581	95.25
33	కాదలూరు	1279	1177	92.30
34	పీ హడగలి	565	543	96.11
35	ఎం హనుమాపురం	714	666	93.28
36	ఎం హనుమాపురం	917	828	90.29
37	మురడి	691	623	90.16
38	మురడి	714	627	87.82
39	మురడి	784	669	85.33
40	మురడి	634	592	93.38
41	తమ్మెపల్లి	660	612	92.73
42	కల్యం	854	806	94.38
43	కల్యం	729	688	94.38
44	నేమకల్లు	1050	925	88.10
45	నేమకల్లు	1082	932	86.14
46	బొమ్మనహాళ్	775	650	83.87
47	బొమ్మనహాళ్	649	501	77.20
48	బొమ్మనహాళ్	1081	890	82.33
49	బొమ్మనహాళ్	645	542	84.03
50	బొమ్మనహాళ్	745	570	76.51
51	కురువళ్లి	1229	1061	86.33
52	చంద్రగిరి	1279	1104	86.32
53	సిద్దారాంపురం	1127	960	85.18
54	బొల్లనగుడ్డం	1036	930	89.77
56	కల్లుహోళ	709	687	96.90
57	కల్లుహోళ	631	552	87.48
58	కల్లుహోళ	561	510	90.91
59	హరేసముద్రం	881	781	88.65
60	దేవగిరి	995	852	85.63
61	దేవగిరి	1059	922	87.06
62	బందూరు	626	576	93.01
63	ఉద్దేహాళ్	663	587	88.54
64	ఉద్దేహాళ్	593	528	89.04
65	ఉద్దేహాళ్	631	539	85.42
66	ఉద్దేహాళ్	555	462	83.24
67	ఉద్దేహాళ్	779	697	89.47
68	ఉద్దేహాళ్	654	579	88.53
69	ఉంతకల్లు	793	648	81.72
70	ఉంతకల్లు	736	655	88.99
71	ఉంతకల్లు	814	730	89.68
72	ఉంతకల్లు	817	719	88.00
73	కొలగనహళ్లి	1159	1015	87.58
74	లింగదహాళ్	987	879	89.06
75	ఏళంజి	529	466	88.09
76	కానాపురం	722	657	91.00
77	కానాపురం	667	574	86.06
78	శ్రీధరఘట్ట	674	563	83.53
79	శ్రీధరఘట్ట	552	470	85.14
80	శ్రీధరఘట్ట	620	546	88.06
81	శ్రీధరఘట్ట	551	479	86.93
82	క్రిష్ణాపురం	639	525	82.16
83	ఉప్పరహాళ్	951	824	86.65
84	గౌనూరు	431	368	85.38
85	ఎల్‌బీ నగర్	720	599	83.19
86	గోనేహాళ్	809	673	83.19
87	గోనేహాళ్	840	710	84.52
88	సింగానహళ్లి	1182	1049	88.75
89	కల్లుదేవనహళ్లి	731	672	91.93
90	తారాకాపురం	747	667	89.29
91	గోవిందవాడ	700	610	87.14
92	గోవిందవాడ	618	530	85.76
93	గోవిందవాడ	869	727	83.66
94	గోవిందవాడ	687	568	82.68
95	గోవిందవాడ	1134	922	81.31
96	డి హొన్నూరు	1199	980	81.73
97	డి హొన్నూరు	786	672	85.50
98	డి హొన్నూరు	637	554	86.97
99	డి హొన్నూరు	848	693	81.72
100	డి హొన్నూరు	784	691	88.14
101	హొస్నళ్లి	694	629	90.63
102	అంబాపురం	1155	1008	87.27
103	జక్కలవడికి	890	803	90.22
104	జక్కలవడికి	928	833	89.76
105	గజిగేర	873	783	89.69
106	గజిగేర	795	702	88.30
107	యరగుంట	1074	943	87.80
108	యరగుంట	957	789	83.39
109	యరగుంట	1068	922	83.33
110	యరగుంట	735	597	81.22
111	యరగుంట	650	516	79.38
112	యరగుంట	1025	852	83.12
113	బెణికల్లు	889	811	91.23
114	బెణికల్లు	722	623	86.29
115	బ్రహ్మసముద్రం	1050	791	75.33
116	బ్రహ్మసముద్రం	887	771	86.92
117	బిదురుకొంతం	843	769	91.22
118	మీనహళ్లి	702	639	91.03
119	ఉడేగోళం	771	728	94.42
120	43ఉడేగోళం	676	633	93.64
121	కే మారెంపల్లి	536	505	94.22
122	కణేకల్లు	1062	720	67.80
123	కణేకల్లు	641	477	74.41
124	కణేకల్లు	606	415	68.48
125	కణేకల్లు	576	352	61.11
126	కణేకల్లు	577	402	69.67
127	కణేకల్లు	1084	855	78.87
128	కణేకల్లు	784	563	71.81
129	కణేకల్లు	879	647	73.61
130	కణేకల్లు	944	720	76.27
131	కణేకల్లు	950	741	78.00
132	కణేకల్లు	955	727	76.13
133	కణేకల్లు	979	773	78.96
134	కణేకల్లు	1008	809	80.26
135	కణేకల్లు	952	692	72.69
136	కణేకల్లు	772	641	83.03
137	కణేకల్లు	659	557	84.52
138	హులికెర	871	776	89.09
139	హులికెర	814	702	86.24
140	హులికెర	664	581	87.50
141	హులికెర	512	461	90.04
142	నల్లంపల్లి	729	676	92.73
143	గోపులాపురం	1249	1132	90.63
144	కొత్తపల్లి	849	684	80.57
145	కొత్తపల్లి	1080	861	79.72
146	గంగాలాపురం	875	813	92.91
147	రచ్చుమర్రి	718	672	93.59
148	ఆదిగానిపల్లి	900	836	92.89
149	గరుడచేడు	1261	1125	89.21
150	తుంబిగనూరు	1114	1031	92.55
151	ఎస్ హనుమాపురం	717	596	83.12
152	ఎస్ హనుమాపురం	916	846	92.36
153	నాగేపల్లి	952	892	93.70
154	మాల్యం	1159	1009	87.06
155	మాల్యం	727	652	89.68
156	మాల్యం	597	522	87.44
157	సొల్లాపురం	754	637	84.48
158	సొల్లాపురం	904	806	89.16
159	కోకూర్తి	603	537	89.05
160	కోకూర్తి	793	745	93.95
161	హనకనహాళ్	660	560	84.85
162	హనకనహాళ్	635	546	85.98
163	హనకనహాళ్	683	585	85.65
164	హనకనహాళ్	633	568	89.73
165	మెచ్చిరి	790	704	89.11
166	మెచ్చిరి	917	822	89.64
167	పల్లేపల్లి	784	729	92.98
168	పల్లేపల్లి	805	746	92.67
169	మల్లాపురం	889	779	87.63
170	మల్లాపురం	463	410	88.55
171	మల్లాపురంతాండ	261	241	92.34
172	చదం	1132	934	82.51
173	సీ.గొల్లలదొడ్డి	790	711	90.00
174	సీ.గొల్లలదొడ్డి	912	807	88.49
175	ఆర్‌బీ వంక	1089	900	82.64
176	ఆర్‌బీ వంక	683	611	89.46
177	ఆర్‌బీ గొల్లలదొడ్డి	286	272	95.10
178	గ్రామదట్ల	705	633	89.79
179	గ్రామదట్ల	652	590	90.49
180	టీ వీరాపురం	1273	1140	89.55
181	టీ వీరాపురం	1259	1075	85.39
182	రాయదుర్గం	1466	1020	69.58
183	రాయదుర్గం	1180	780	66.10
184	రాయదుర్గం	1238	910	73.51
185	రాయదుర్గం	878	713	81.21
186	రాయదుర్గం	1238	952	74.72
187	రాయదుర్గం	1471	1157	78.65
188	రాయదుర్గం	1026	866	84.41
189	రాయదుర్గం	810	661	81.60
190	రాయదుర్గం	1264	921	72.86
191	రాయదుర్గం	1229	939	76.40
192	రాయదుర్గం	1397	1038	74.30
193	రాయదుర్గం	1266	979	77.33
194	రాయదుర్గం	1048	895	85.40
195	రాయదుర్గం	1462	1162	79.48
196	రాయదుర్గం	1182	996	84.26
197	రాయదుర్గం	972	927	95.37
198	రాయదుర్గం	818	657	80.32
199	రాయదుర్గం	1195	1014	84.85
200	రాయదుర్గం	1254	1065	84.93
201	రాయదుర్గం	776	680	87.63
202	రాయదుర్గం	854	749	87.70
203	రాయదుర్గం	1336	1023	76.57
204	రాయదుర్గం	1138	922	81.02
205	రాయదుర్గం	952	799	83.93
206	రాయదుర్గం	1119	917	81.95
207	రాయదుర్గం	795	562	70.69
208	రాయదుర్గం	1226	1037	84.58
209	రాయదుర్గం	1089	915	84.02
210	రాయదుర్గం	1101	932	84.65
211	రాయదుర్గం	813	737	90.65
212	రాయదుర్గం	1479	1223	82.69
213	రాయదుర్గం	1379	1207	87.53
214	రాయదుర్గం	886	789	89.05
215	రాయదుర్గం	1021	922	90.30
216	రాయదుర్గం	1472	1236	83.97
217	రాయదుర్గం	744	604	81.18
218	రాయదుర్గం	897	723	80.60
219	రాయదుర్గం	1020	861	84.41
220	రాయదుర్గం	1037	852	82.16
221	రాయదుర్గం	891	761	85.41
222	రాయదుర్గం	963	664	68.95
223	రాయదుర్గం	1355	1201	88.63
224	రాయదుర్గం	1273	999	78.48
225	రాయదుర్గం	1272	833	65.49
226	రాయదుర్గం	1048	775	71.49
227	రాయదుర్గం	1058	910	86.01
228	రాయదుర్గం	1401	1083	77.30
229	రాయదుర్గం	614	497	80.94
230	కొంతానపల్లి	1013	918	90.62
231	వడ్రవన్నూరు	1256	1166	92.83
232	డి కొండాపురం	1255	1053	83.90
233	డి కొండాపురం	1286	1146	89.11
234	74 ఉడేగోళం	1332	1078	80.93
235	74 ఉడేగోళం	1253	1068	85.24
236	ఆయతపల్లి	810	704	86.91
237	బీఎన్‌హళ్లి	732	698	95.36
238	బీఎన్‌హళ్లి	933	868	93.03
239	రాయంపల్లి	758	682	89.97
240	ఆవులదట్ల	873	756	86.60
241	ఆవులదట్ల	694	563	81.12
242	కదరంపల్లి	1057	995	94.13
243	నాగిరెడ్డిపల్లి	700	628	89.71
244	వేపరాళ్ల	541	481	88.91
245	వేపరాళ్ల	977	891	91.20
246	కాశీపురం	929	852	91.71
247	కెంచానపల్లి	1357	1235	91.01
248	రేకులకుంట	1007	909	90.27
249	జుంజురంపల్లి	704	625	88.78
250	జుంజురంపల్లి	690	598	86.67
251	మలకాపురం	701	595	84.88
252	సిరిగేదొడ్డి	1343	1218	90.69
253	గొల్లపల్లి	1129	1023	90.61
254	గొల్లపల్లి	760	687	90.39
255	గొల్లపల్లి	516	487	94.38
256	గొల్లపల్లి	772	692	89.64
257	కేపీదొడ్డి	1324	1170	88.37
258	అడిగుప్ప	352	336	95.45
259	గలగల	1049	959	91.42
260	గలగల	781	708	90.65
261	పైదొడ్డి	716	688	96.09
262	గలగల	641	574	89.55
263	ఆర్ కొత్తపల్లి	712	666	93.54
264	రంగసముద్రం	881	790	89.67
265	తాళ్లకెర	477	402	84.28
266	తాళ్లకెర	877	818	93.27
267	తాళ్లకెర	749	669	89.32
268	తాళ్లకెర	683	638	93.41
269	కోనాపురం	981	881	89.81
270	బీటీపీ	1354	1170	86.41
271	కేపీకుంట	712	655	91.99
272	గుమ్మఘట్ట	949	800	84.30
273	గుమ్మఘట్ట	1042	871	83.59
274	గోనబావి	1128	943	83.60
275	గోనబావి	1090	885	81.19
276	గోనబావి	712	619	86.94
277	గోనబావి	601	527	87.69
278	పూలకుంట	1254	1022	81.50
279	పూలకుంట	1417	1069	75.44
280	వీరాపురం	733	694	94.68
281	75 వీరాపురం	836	784	93.78
282	కలుగోడు	1029	885	86.01
283	కలుగోడు	1176	1004	85.37
284	జే వెంకటంపల్లి	1173	1016	86.62
285	బేలోడు	1248	1139	91.27
286	పై గుండ్లపల్లి	239	230	96.23
287	నేత్రపల్లి	986	896	90.87
288	నేత్రపల్లి	1019	942	92.44
289	మారెంపల్లి	926	817	88.23
290	దేవరెడ్డిపల్లి	895	786	87.82
291	భూపసముద్రం	981	842	85.83
292	భూపసముద్రం	804	715	88.93
293	యర్రంపల్లి	477	434	90.99
294	ఎస్ హొస్సళ్లి	326	301	92.33
295	రంగచేడు	1000	936	93.60
296	రంగచేడు	959	844	88.01
మొత్తం	296	2,64,352	2,27,248	85.96

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ పరామర్శ



బెళుగుప్పలో వైఎస్సార్‌సీపీ నాయకులను పరామర్శిస్తున్న ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: ఏ ఒక్కరూ అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ భరోసా ఇచ్చారు. పోలింగ్ రోజున టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన శివలింగప్ప, బాబురెడ్డి, హరిజన పెద్దన్నను మంగళవారం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పరామర్శించారు. ఎన్నికల పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులకు దిగడం హేయమైన చర్య అని విశ్వ, శంకరనారాయణ అన్నారు. టీడీపీ నాయకులు ఎన్నికల జరుగుతున్న సమయాల్లోనే వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలపై దాడులకు దిగి, భయభ్రాంతులకు గురిచేయాలని చూశారని, దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, బెళుగుప్ప ఉప సర్పంచ్ పాతన్న, మాజీ సర్పంచ్ రామేశ్వరరెడ్డి, పూల ప్రసాద్, వెంకటేశులు, పురుషోత్తం, వేణుగోపాల్, పాతన్న తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడి



మాట్లాడుతున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీకి అన్ని వర్గాల మద్దతు ఉండడంతో జీర్ణించుకోలేక టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తున్నారని వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప గృహంలో పార్టీ మండల నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి టీడీపీ దాడులను ఖండించారు. ఎన్నికల పోలింగ్ రోజున బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, నాయకులు బాబురెడ్డి, పార్టీ నాయకులు దళితుడు అయిన హరిజన పెద్దన్నపై విచక్షణారహితంగా దాడులకు దిగారన్నారు. బెళుగుప్ప మండలం టీడీపీ కంచుకోటగా మెజార్టీ ఉండేదని, వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం తర్వాత ప్రతి ఎన్నికల్లోనూ ఆ పార్టీ కనుమరుగవుతుండడంతో దాడులు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న తెలిపారు. దళితుడు పెద్దన్నపై టీడీపీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి నరేంద్ర తెలిపారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచ్‌లు రమేష్, రుద్రానంద, పురుషోత్తం, ఎంపీటీసీలు ప్రసాద్, ఈశ్వర్, వరలక్ష్మి, నాయకులు పూలప్రసాద్, వెంకటేశులు, పాతన్న, వెంకటరెడ్డి, రాజగోపాల్, మారుతీరెడ్డి, రామేశ్వరరెడ్డి, ముత్యాలరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎర్రిస్వామి, గోపాల్, రామాంజనేయులు, యోగేస్‌రెడ్డి, హనుమంతురాయుడు, వేణుగోపాల్, బీమన్న తదితరులు ఖండించారు.

మృతుడి బంధువుల ఆందోళన



రోడ్డుపై నిరసన తెలుపుతున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజు(35) కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడంతోపాటు సకాలంలో పోస్టుమార్టం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం రాయదుర్గంలోని ఆస్పత్రి ఎదుట మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. గర్భిణి అయిన తన భార్యకు వైద్య చికిత్స కోసం కుమారుడితో కలసి ద్విచక్ర వాహనంపై రాయదుర్గంలోని ప్రభుత్వాస్పత్రికి సోమవారం వస్తూ గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం గ్రామానికి చెందిన రాజు మృతి చెందిన విషయం తెలిసిందే. రాయదుర్గం సమీపంలోని బీటీపీ లే అవుట్ వద్ద టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన భార్య, కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మృతదేహానికి సకాలంలో పోస్టుమార్టం చేయకపోవడంతో బంధువుల్లో అసహనం పెరిగిపోయింది. 24 గంటలు గడిచినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో మరింత ఆగ్రహానికి లోనైన బంధువులు రోడ్డుపైకి చేరుకుని ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి తమ్ముడు చంద్రశేఖర్ తదితరులు డిమాండ్ చేశారు.

ఉరవకొండలో పోటెత్తిన ఓటర్లు

మండలం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పురుషులు	స్త్రీలు	శాతం
ఉరవకొండ	67,921	57076	27,929	29091	81.03
విడపనకల్లు	44,227	38142	19,363	18,773	83.24
వజ్రకరూరు	43,484	36,519	18,384	18,132	83.98
కూడేరు	32,264	29,117	14,626	14,488	90.24
బెళుగుప్ప	36,443	31,587	15,889	15,698	86.67
	2,24,339	102441	96,241	96,182	85.78

ఉరవకొండ: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ప్రజలు పోటెత్తారు..ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా 85.78 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఇందులో అత్యధికంగా కూడేరు మండలం 90.24 శాతం రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదయ్యింది. మండలాల వారీగా నమోదు అయిన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. దీంతో పాటు ఉరవకొండకు సంబంధించి 30,697 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 23,849 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 11,380 మంది పురుషులు, 12,468 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 77.69 శాతం పోలింగ్ జరిగింది.

ఇప్పేరులో రాత్రి 12 గంటలకు ముగిసిన పోలింగ్

కూడేరు: కూడేరు మండలం ఇప్పేరు పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియ సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ముగిసిందని తహసీల్దార్ రత్న రాధిక మంగళవారం తెలిపారు. కూడేరు మండలంలో 90 శాతం పోలింగ్ జరిగినట్లు ఆమె వెల్లడించారు. మొత్తం 32,264 మంది ఓటర్లు ఉండగా అందులో 29,117 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆమె తెలిపారు. పురుషులు 14,598 మంది, మహిళలు 14,516 మంది, ఇతరులు ముగ్గురు ఓటేసినట్లు ఆమె చెప్పారు.

ఉజ్వల హోమ్ తనిఖీ



ఉజ్వల హోమ్‌ను తనిఖీ చేస్తున్న జడ్జి శివప్రసాద్

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని పార్వతీనగర్‌లో ఉన్న ఉజ్వల హోమ్‌ను రాష్ట్ర న్యాయ సేవాధి కారి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ మంగళవారం ఉజ్వల హోమ్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జడ్జి శివప్రసాద్ ఉజ్వల హోమ్‌లో ఉన్న మహిళలతో మాట్లాడారు. అక్కడ కల్పించిన వసతులపై ఆరాతీశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు.


హమ్మయ్యా.. ఓటేసేశాం!

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలోని ఎంపీపీ స్కూల్ 234, 235 పోలింగ్ బూత్‌లలో రాత్రి 10.30 గంటల వరకు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ఈవీఎం మొరాయించడంతో 8.30 గంటలకు ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రం పరిశీలనకు వచ్చిన ఈఏఆర్‌ఓ తహసీల్దార్ చిట్టిబాబుతో ఇరు పార్టీల నేతలు పోలింగ్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్పందించిన ఆమె.. సాయంత్రం 6 గంటల్లోపు పోలింగ్ కేంద్రంలో ఉన్నవారందరికీ ఓటు వేయడానికి అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ఓటర్లు రాత్రి 10.30 గంటల వరకు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాయదుర్గం మండలంలో 88.61 శాతం ఓట్లు నమోదయినట్లు ప్రకటించారు.

ఘనంగా వాసవీ జయంతి

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవాన్ని మంగళవారం ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఏటా వైశాఖ శుద్ధ సప్తమి రోజున కన్యకా పరమేశ్వరాలయంలో వాసవీ జయంతి కనుల పండువగా నిర్వహిం చడం ఆనవాయితీ. ఆలయంలో అమ్మ వారికి ఉదయం నుంచి 18 రకాల రసాలు, సుగంధ ద్రవ్యాలు, వనమూలికలు, పంచామృతాభిషేకాలు అనంతరం క్షీరాభిషేకం నిర్వహించారు. వాసవీ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో శీతల పానీయాలు, తీర్థ ప్రసాద పంపిణీ చేశారు. సాయంత్రం ప్రత్యేక పూలతో వెండిపూత రథంలో పుష్పాలంకరణలతో అమ్మవారి చి త్ర పటాన్ని ఆర్యవైశ్యులు గ్రామోత్సవం చేశారు.

పొలం పనుల్లో రైతులు బిజీ



కడదరకుంట వద్ద ట్రాక్టర్‌తో నేలను దుక్కి చేస్తున్న దృశ్యం

కూడేరు: మండలంలో ఓ మోస్తరుగా వర్షం కురిసింది. వాతావరణంలో మార్పులు చేసుకొని మేఘాలు కమ్ముకుంటున్నాయి. దీంతో రైతన్నలు ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. జయపురం, చోళసముద్రం, జల్లిపల్లి, ఉదిరిపికొండ, కడదరకుంట, ఇప్పేరు, కూడేరు, మరుట్లతో పాటు మరికొన్ని గ్రామాల్లో రెండు రోజులుగా రైతులు నేలను ట్రాక్టర్, నాగలితో దుక్కి చేసే పనిలో నిమగ్నమయ్యారు. దుక్కిచేసిన తర్వాత నేల బాగా ఎండకు ఎండకాగితే పంటను నాశనం చేసే సూక్ష్మ క్రిములన్నీ నశిస్తాయని రైతులు చెప్తున్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు కృతజ్ఞతలు



మెట్టు గోవిందరెడ్డి, ఎమ్మెల్యేఅభ్యర్థి

రాయదుర్గం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కోసం పనిచేసిన పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం స్థానిక నివాసంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో తనతో పాటు కుటుంబ సభ్యుల కలిసి శ్రమించిన అన్ని వర్గాల వారికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆశీర్వాదంతో తప్పక మంచి మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బూత్‌ల వారీగా నమోదైన పోలింగ్ సరళిని చూస్తే ఫ్యాన్ మరోమారు ప్రభంజనం సృష్టించడం ఖాయమని తెలియజేశారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం శ్రేయస్కరం



గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి గీతాభార్గవి

బొమ్మనహాళ్: ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం తల్లీ బిడ్డకు శ్రేయస్కరమని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి తెలిపారు. పీహెచ్‌సీలో మంగళవారం ప్రధానమంత్రి స్వస్థ మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వివిధ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి గీతాభార్గవి మాట్లాడుతూ గర్భిణులు రక్తహీతన, రక్తపోటు పరీక్షలను ప్రతి నెలా చేయించుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని, తాజా ఆకుకూరలు, కూరగాయలు తినాలన్నారు. అత్యవసరమైన సమయంలో 108 వాహన సర్వీసును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్ ఉమాదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ జాతర



కూడేరు: హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

కూడేరు: మండలంలోని కమ్మూరులో గ్రామదేవతలైన పెద్దమ్మ, మారెమ్మ జాతర భక్తిశ్రద్ధలతో జరిగింది. మంగళవారం ఆలయంలో మృత్యుంజయ హోమం, యజ్ఞం, తదితర పూజలు వేదపండితులు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రంగారెడ్డి, గ్రామపెద్దలు, నిర్వాహకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుధవారం పెద్దమ్మ, మారెమ్మలకు ప్రతి ఇంటి నుంచి బోనాలను సమర్పించనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

మరుట్లలో పోలీస్ పహారా



మరుట్ల-1వ కాలనీలో పహారా కాస్తున్న పోలీసులు

కూడేరు: మరుట్ల-1వ కాలనీలో పోలీస్ పహారా కాస్తున్నట్లు సీఐ శివ రాముడు మంగళవారం తెలిపారు. సోమవారం పోలింగ్ సందర్భంగా బండారు శ్రీనివాసులు అనే వ్యక్తిపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. గాయపడిన శ్రీనివాసులు పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశాడు. దీంతో గ్రామంలో ఎవరూ ఘర్షణ పడకుండా ఉండేందుకు సీఐ శివరాముడు మరుట్ల-1వ కాలనీలో పర్యటించారు. ఎవరైనా సరే శాంతి భద్రలకు విఘాతం కలిగిస్తే, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

టెట్రా ప్యాకెట్ల పట్టివేత

గుమ్మఘట్ట: మండలంలోని కేపీ కుంట చెక్‌పోస్టు వద్ద 58 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు (90ఎంఎల్)ను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ మురళీమోహన్ తెలిపారు. తాళ్లకెరకు చెందిన టీడీపీ నాయకుడు పెన్నేష్ అను వ్యక్తి నుంచి మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేశారు.వాస్తవంగా 384 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని 58 ప్యాకెట్లను మాత్రమే మీడియాకు తెలుపడం విశేషం.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని కొత్తూరులో ఓటమి భయంతో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై మంగళవారం దాడి చేశారు. మండలంలోని కొత్తూరులో సోమవారం చిన్నపాటి ఘర్షణల మధ్య పోలింగ్ జరిగింది. టీడీపీకి చెందిన వారు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తుండగా, వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో మంగళవారం వైఎస్సార్‌సీపీకి చెందిన హనుమంతరాయుడుపై టీడీపీకి చెందిన జ్యోతి, అనసూయ, లలితమ్మ, శకుంతలమ్మ, చిట్టెమ్మ, ఈశ్వరమ్మ, సోమనాథ్, నరసింహులు, వెంకటేశులు, రవి, నరసింహులు, బన్ని, మంజు దాడి చేశారు. ఈ దాడిలో హనుమంతరాయుడు గాయపడ్డాడు. అడ్డు వచ్చిన వైఎస్సాసీపీ కార్యకర్తలు తిమ్మక్క, వంశీ, చిట్టెమ్మ, నాగమణి, పాతక్క,పాతలింగప్ప, నరసింహులుపైనా దాడి చేశారు.